దేవరకద్రలో రెండు నామినేషన్లు దాఖలు

దేవరకద్ర, నవంబర్ 7 : దేవరకద్ర అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మంగళవారం దేవరకద్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి రెండు నామినేషన్ దాఖలు చేసినట్లు దేవరకద్ర రిటర్నింగ్ అధికారి నటరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నచింతకుంట మండలం కురుమూర్తి గ్రామానికి చెందిన బోయ రాము ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేశారు. అదేవిధంగా ధర్మసమాజ్ పార్టీ నుంచి జంగయ్య నామినేషన్ వేసినట్లు తెలిపారు. దీంతో దేవరకద్ర నియోజకవర్గంలో ఇప్పటివరకు మూడు నామినేషన్లు దాఖలు వేసినట్లు తెలిపారు. నామినేషన్ వేసేందుకు దాదాపు 20 మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలు తీసుకెళ్లారు.

ఆశీర్వాద సభకు విచ్చేసిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు

మదనాపురం, నవంబర్ 7 : దేవరకద్ర మండల కేంద్రంలో సోమవారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు వేలాదిగా విచ్చేసి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి మద్దతుగా నిలిచిన ప్రతిఒక్కరికీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జయంతి మంగళవారం ప్రకటనలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో దేవరకద్ర నియోజక వర్గం ఎంతో ప్రగతి సాధించిందని పేర్కొన్నారు. నియోజక వర్గంలో మరింత అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికే హ్యాట్రిక్ విజయం అందించాలని నియోజక వర్గ ప్రజలకు ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 7 : పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అడ్డాకుల జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. వనపర్తి నియోజకవర్గం అడ్డాకుల మండలం బలీదుపల్లి గ్రామానికి చెందిన లక్ష్మి (42) ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ సోమవారం ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందింది. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి మంగళవారం మృతురాలి ఇంటికి వెళ్లి ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె అంత్యక్రియల కోసం రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా మృతురాలి కుతూరు చదువుకు ఆర్థిక సాయం చేస్తానని, ఇల్లు నిర్మించుకోవడానికి కూడా తవ వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సంతాపం తెలిపారు. అయన రాలేకపోవడంతో ఆయన ప్రతినిధి ప్రమోద్‌రెడ్డి లక్ష్మి మృతదేహానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ప్రశాంత వాతావరణంలో ఓటు వేయాలి

భూత్పూర్‌లో కవాత్తు చేస్తున్న కేంద్ర బలగాలు

భూత్పూర్, నవంబర్ 7 : ప్రశాంత వాతావరణంలో ఓటును వినియోగించుకోవాలని కోరుతూ ఎస్సై శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు కవాతును నిర్వహించారు. మంగళవారం భూత్పూర్, అమిస్తాపూర్, వెల్కిచర్ల, మద్దిగట్ల, కొత్తమొల్గర గ్రామాల్లో అడిషనల్ ఎస్పీ సురేశ్ సమక్షంలో పోలీసులతో కవాత్తు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కేంద్ర బలగాలతో వీధుల గుండా ర్యాలీ నిర్వహించి ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా సజావుగా జరగాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేంద్ర బలగాలు, పోలీసులు ఉన్నారు.

ఆల హ్యాట్రిక్ విజయం ఖాయం

కొత్తకోట, నవంబర్ 7 : ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని జెడ్పీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని అమడబాకులలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అంశాలు ప్రతి పేదలకు లబ్ధి పొందే విధంగా ఉన్నాయని, మహిళలకు సౌభాగ్య లక్ష్మి, కేసీఆర్ బీమా, అగ్రవర్ణ పేదలకు కార్పొరేట్ స్థాయిలో గురుకుల పాఠశాలలు నెలకొల్పనున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, ఎంపీపీ గుంతమానిక, వైస్ చైర్‌పర్సన్ జయమ్మ, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, వాసుదేవారెడ్డి, అయ్యన్న, బాలనారాయణ, కొండారెడ్డి, భీంరెడ్డి, సంధ్య, యాదగిరి, భాస్కర్, బాలకృష్ణ, బాలకృష్ణారెడ్డి, తిరుపతయ్య పాల్గొన్నారు.

కొత్తకోట : 11వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

భూత్పూర్ : 4వ వార్డులో ప్రచారం చేస్తున్న బస్వరాజ్‌గౌడ్

భూత్పూర్‌లో..

భూత్పూర్, నవంబర్ 7 : అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. మంగళవారం మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ మున్సిపాలిటీలోని 4వ వార్డులో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గెలిస్తేనే మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉంటేనే తెలంగాణలో సంక్షేమ పథకాలు సజావుగా అమలవుతాయన్నారు. ఈనెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రైతుబంధు మండలాధ్యక్షుడు నర్సింహాగౌడ్, సింగిల్ విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, ముడా డైరెక్టర్లు చంద్రశేఖర్‌గౌడ్, సాయిలు, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నారాయణగౌడ్, నాయకులు సత్యనారాయణ, మురళీధర్‌గౌడ్, అశోక్‌గౌడ్, అహ్మద్, రాములాథోడ్, యాసీన్, యాదయ్య, గడ్డం ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

ఏర్పాట్లు పూర్తి చేయాలి

- దేవాదాయ రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), నవంబర్ 7 : పేదల తిరుపతిగా భావించే శ్రీకురుమూర్తి స్వామి బ్రహోత్సవాల్లో భారీగా భక్తులు తరలివస్తారని, వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలని దేవదాయ రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు ఆలయ సిబ్బందికి ఆదేశించారు. మంగళవారం చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్ గ్రామ సమీపంలోని కురుమూర్తి ఆలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం త్వరలో రానున్న స్వామి వారి బ్రహోత్సవాల కోసం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. బ్రహోత్సవాల్లో పారిశుధ్యం లోపించకుండా ప్రత్యేక శ్రద్ధ వహించి చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే తాగునీరు, విద్యుత్, పుష్కరిణి వద్ద సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి మదనేశ్వర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధం

- ప్రత్యేక కలెక్టర్ యాదయ్య

జానంపేటలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

మూసాపేట, నవంబర్ 7 : ఎన్నికలకు అన్ని పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసినట్లు ప్రత్యేక కలెక్టర్ యాదయ్య అన్నారు. మూసాపేట మండలం జానంపేట, పోల్కంపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం డీపీవో వెంకటేశ్వర్‌ర్లుతో కలిసి తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సరఫరా, సరిపడే వెళ్తూరు, ప్రహరీ, ర్యాంప్, మరుగుదొడ్లు, నీటి వసతి ఉన్నాయా లేవా అని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కోసం అన్ని పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. వారి వెంట ఎంపీడీవో స్వరూప, ఎంపీవో సరోజ పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రికెట్ టోర్నీ

మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 7 : లిటిల్ స్కాలర్స్ స్కూల్ ఆధ్వర్యంలో స్థానిక ఎండీఏసీ మైదానంలో జలజం సత్యనారాయణ స్మారక అంతర్ పాఠశాలల క్రికెట్ టోర్నీ ఉత్సాహంగా కొనసాగుతున్నది. మంగళవారం డీఈవో రవీందర్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. జలజం సత్యనారాయణ విద్యారంగానికి చేసిన సేవలను గుర్తుచేశారు. మ్యాచ్‌లో లుంబిని, గీతశ్రీ, అఫెక్స్, ఉదయమెమోరిల్ జట్లు గెలిచాయి. కార్యక్రమంలో లిటిల్ స్కాలర్స్ స్కూల్ డైరెక్టర్ విదుషిరాయ్, ఎండీసీఏ ఉపాధ్యక్షుడు సురేశ్ కుమార్, ప్రిన్సిపాల్ రవీందర్, పీఈటీలు వినోద్, అరుణ్, నాసర్, వెంకట్ పాల్గొన్నారు.

పీయూలో వాలీబాల్ జట్ల ఎంపికలు

పాలమూరు, నవంబర్ 7 : పాలమూరు విశ్వవిద్యాలయంలో మంగళవారం వాలీబాల్ జట్ల ఎంపికను నిర్వహించినట్లు ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులకు ఉద్దేశించి మాట్లాడారు. క్రీడాల్లో మంచి ప్రతిభను కనబర్చి విజయం సాధించాలని క్రీడాకారులకు సూచించారు. కర్ణాటక జేఎన్‌టీయూలో టోర్నమెంట్‌కు పీయూ నుంచి మంగళవారం క్రీడాకారులు బయలుదేరారు. ఈ సందర్భంగా పీయూ ఉపకులపతి ప్రొఫెసర్ లక్ష్మీకాంత్‌రాథోడ్, రిజిస్ట్రార్ గిరిజామంగతాయారు క్రీడాకారులకు యూనిఫాం అందించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సత్యభాస్కర్, కబడ్డీ కోచ్ కురుమూర్తి, శ్రీనివాస్, మల్లేశ్, వెంకటప్ప, వాలీబాల్ కోచ్ చిన్నవీరయ్య, శ్వేత, కవిత, సుచేతన్‌రెడ్డి పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకుల పోస్టులకు ఆహ్వానం

పాలమూరు, నవంబర్ 7 : స్థానిక ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో 2023-24కు సంబంధించి కమిషనరేట్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు కళాశాలలో తెలుగు, పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్, కామర్స్ సబ్జెక్టులలో బోధించుటకు అతిథి అధ్యాపకుల దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి మంగళవారం ప్రకటనలో తెలిపారు. వాటికి సంబంధిత విభాగాల్లో 55 శాతం మార్కులు ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు 50శాతం మార్కులు కల్గి ఉండాలని తెలిపారు. తమ దరఖాస్తులు ఈనెల 8వ తేదీ సాయంత్రం 4:30 గంటల లోగా సమర్పించాలని, 9న ఉదయం 10గంటలకు ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు తెలిపారు.

జాతీయ వాలీబాల్ జట్టుకు గాధిర్యాల్ యువకుడి ఎంపిక

మహ్మదాబాద్, నవంబర్ 7 : మండలంలోని గాధిర్యాల్ గ్రామానికి చెందిన హర్షవర్ధన్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడల్లో రెండు సర్టిఫికెట్లు సంపాదించి జాతీయ స్థాయిలో అండర్-17 విభాగంలో ఎంపిక అయ్యాడు. దీంతో గ్రామ సర్పంచ్ వెంకట్‌రాంరెడ్డి, గ్రామస్తులు హర్షవర్ధన్‌ను ఘనంగా పూలమాల, శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకట్‌రాంరెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చించి తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. జాతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు అంజిలయ్య, లక్ష్మి, ఉపసర్పంచ్ రామకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

9న ఉమ్మడి జిల్లా ఖోఖో జట్ల ఎంపిక

మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 7 : మెదక్ జిల్లాలో ఈనెల 15 నుంచి జరగనున్న రాష్ట్ర స్థాయి జూనియర్ ఖోఖో టోర్నీలో పాల్గొనే ఉమ్మడి జిల్లా బాల, బాలికల జట్ల ఎంపికలను ఈనెల 9న నారాయణపేట జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో నిర్వహిస్తున్నట్లు ఖోఖో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఒబేదుల్లాకొత్వాల్, వీలియమ్స్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు ఉదయం 9 గంటలకు రిపోర్టు చేయాలని కోరారు. వివరాల కోసం 9948866747 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

హోంమంత్రి రాకకు ఏర్పాట్లు పరిశీలన

కొత్తకోట, నవంబర్ 7 : పట్టణంలోని శివ వార్డెన్‌లో బుధవారం నిర్వహించే సమ్మేళానానికి రాష్ట్ర హోం శాఖ మంత్రి మహబూద్‌అలీ రానున్నారు. వాటికి సంబందించిన ఏర్పాట్లను మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్ మంగళవారం పరిశీలించారు. మైనార్టీల ఆత్మీయ సమ్మేళానికి మహమూద్‌అలీతోపాటు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ పాల్గొంటారని తెలిపారు. ముస్లింలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఖాజ మైనొద్దీన్, నాయకులు ఎస్‌కే.గనీ, అలీం, వసీంఖాన్, వహీద్, రజీయోద్దీన్, చాంద్‌పాషా, బాబా, సయ్యద్ అజీం, తాహేర్ బాబా, సాజద్‌అలీ, మజీద్‌ఖాన్, వినోద్‌సాగర్ పాల్గొన్నారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, నవంబర్ 7 : రాష్ట్ర హోం మంత్రి మహిముద్ అలీ కొత్తకోట లోని శివ గార్డెన్స్‌లో బుధవారం జరిగే మైనార్టీల ఆత్మీయ సమ్మేళానానికి రానున్నట్లు మైనార్టీ నాయకులు తెలిపారు. మంగళవారం మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కో ఆప్షన్ అజీజ్ మాట్లాడుతూ కొత్తకోటలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి నియోజకవర్గంలోని మైనార్టీలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.